సింగిల్ బిడ్లకు ఓకే

- పర్యాటక శాఖలో కీలక నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పర్యాటక శాఖలో పనులకు సింగిల్ బిడ్లను కూడా ఆమోదించేందుకు నిర్ణయించడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ఒకే బిడ్ దాఖలైన సమయంలో మళ్లీ టెండర్లు ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తున్నప్పటికీ, అధికారులు ఈసారి ఒకే బిడ్‌కు ఆమోదముద్ర వేయడం విశేషం. వాటర్ స్పోర్ట్స్, అడ్వంచర్ స్పోర్ట్స్ వంటి 50 ప్రాజెక్టులకు బిడ్లు ఆహ్వానించగా, 29 ప్రాజెక్టులకు ఒకే బిడ్ చొప్పున దాఖలు కావడం గమనార్హం.

రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు నదులు, కాలువలు, ఇతర జల ప్రాంతాల్లో వాటర్ స్పోర్ట్స్‌తోపాటు, సాహస క్రీడలు, ట్రెక్కింగ్ వంటివి ఏర్పాటుచేసేందుకు బిడ్లు గతేడాది ఆక్టోబరులో ఆహ్వానించారు. ఇందులో వాటర్ స్పోర్ట్స్‌కు 38 బిడ్లు దాఖలుకాగా, ట్రెక్కింగ్‌కు రెండు, ఇతర క్రీడలకు పది బిడ్లు దాఖలయ్యాయి. వీటికి సంబంధించి డిసెంబర్‌లో సాంకేతిక, ఆర్థిక బిడ్ల వివరాలను పరిశీలించారు. అయితే వీటిల్లో 21 అంశాలకు ఒకటి కన్నా ఎక్కువ బిడ్లు దాఖలుకాగా, 29 అంశాలకు ఒక్కొక్కటి మాత్రమే దాఖలయ్యాయి. అనేక ప్రాంతాలు జనాదరణ తక్కువగా ఉండేవి, మారుమూల ప్రాంతాల్లో ఉన్నవి కావడంతోనే ఎక్కువ బిడ్లు దాఖలు కాలేదని అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ఒకటే బిడ్ వచ్చిన వాటిని ఆమోదించాలని పర్యాటకాభివృద్ధి సంస్థ ఎమ్‌డికి సంబంధిత అధికారులు నివేదిక సమర్పించారు. దీనిని అధ్యయనం చేసిన సంస్థ కూడా సింగిల్ బిడ్ దరఖాస్తుదారులకు అనుమతులు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.

ఎన్యుమరేషన్ రహస్యం

- ప్రాథమిక అంచనాలకు స్వస్తి
- లబ్ధిదారులు ఖరారయ్యాకే వెల్లడి
- పంట నష్టాలపై సర్కారు తీరు

గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో కళ్లంలో తడిచిన మిర్చిని పరిశీలిస్తున్న రైతు సంఘం, వ్యకాస నాయకులు పాశం రామారావు, ఈమని అప్పారావు తదితరులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

విపత్తులొచ్చిన సందర్భాల్లో పంట నష్టాలను ప్రభుత్వం అంచనా వేయడం తెలిసిందే. పక్కాగా నష్టాల సమాచారం సేకరించాక నిబంధనలననుసరించి రైతులకు పరిహారం చెల్లిస్తారు. ప్రస్తుతం ఈ ప్రక్రియలో పారదర్శకత లోపిస్తోంది. అంతా గుంభనంగా సాగుతోంది. ప్రభుత్వం 'ఏ సీజన్‌లో నష్టాలకు ఆ సీజన్‌లోనే పరిహారం' అన్నాక అంచనాల్లో రహస్యం రాజ్యమేలుతోంది. పరిహారం అందుకొనే వరకు లబ్ధిదారుల జాబితాల్లో తమ పేరుందో లేదో రైతుకు తెలీనంత సీక్రెసీ అమలవుతోంది. పరిహారం కోసం ప్రభుత్వం వెచ్చించే నిధుల ఆదా కోసమే గూఢచారి సినిమాల్లో మాదిరి మిస్టరీ కొనసాగుతోందని ఆరోపణలొస్తున్నాయి. సాధ్యమైన మేరకు ఎన్యూమరేషన్ స్థాయిలోనే లబ్ధిదారుల ఏరివేతలు, కోతలు జరుగుతున్నాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, మేలో రాష్ట్రంలో పలు జిల్లాల్లో కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయి రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. నష్టం అంచనాలపై వ్యవసాయ, ఉద్యానవన, తదితర శాఖల సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి తయారు చేసే ఎస్టిమేషన్స్ నర మానవుడికి తెలియనీయల్లేదు. లబ్ధిదారుల ఎంపిక ఖరార య్యాకే సమాచారం బయట పెట్టాలన్న ప్రభుత్వ ఆదేశాలున్నాయి.

సుమారు లెక్కల్లేవు

తుపాన్లు, భారీ వర్షాలు, వరదలు, వడగండ్ల వానలు కురిసిన వెంటనే ఊళ్లలో అధికార యంత్రాంగం చూపుతో ప్రాథమిక అంచనాలు వేసి జిల్లా, రాష్ట్ర స్థాయికి పంపడం ఆనవాయితీ. తర్వాత నిదానంగా ఎన్యుమరేషన్ చేపడతారు. ప్రాథమిక స్థాయి అంచనాలలలో ప్రభుత్వానికి నష్టం తీవ్రత తెలిసొస్తుంది. ప్రాథమిక సమాచారంతోనే కేంద్రానికి అత్యవసర సహాయం అర్థిస్తూ విజ్ఞాపనలు పంపుతారు. ప్రభుత్వం ఆ ఆనవాయితీకి స్వస్తి పలికింది. ఎన్ని రోజులైనా సరే, అంచనాల్లో స్పష్టత వచ్చాకనే, నష్టం సమాచారం బయట పెట్టాలన్నది సర్కారు హుకుం. దాంతో తుది లెక్కలు వచ్చే వరకు నష్టం తీవ్రత బయట పడకుండా జాగ్రత్త పడుతున్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లింపు ఎప్పుడు చేసేదీ, అందుబాటులో నిధుల లభ్యత, అందుకు తగ్గట్టు లబ్ధిదారులు.. ఇవన్నీ బేరీజు వేసుకున్నాకనే లబ్ధిదారుల జాబితాలు రెడీ అవుతున్నాయి. ఇ-క్రాప్ నిబంధన వలన ప్రాథమిక అంచనాలు వేయట్లేదని సమాచారం. ఇ-క్రాప్‌లో ఎక్కితేనే పరిహారం ఇస్తున్నందున, ముందస్తు అంచనాలు ప్రకటించాక, తుది లెక్కల్లో ఇ-క్రాప్ చేయని పొలాలను పరిహారం నుంచి తొలగిస్తే విస్తీర్ణంలో ఇబ్బందులొస్తాయని చెబుతున్నారు.

అపార నష్టం

మార్చిలో కురిసిన వర్షాలపై ఇప్పటికీ నష్టం అంచనాలు తేల్లేదు. ఏప్రిల్ 23 నుంచి వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. మరో రెండు మూడు రోజులు కోస్తా, రాయలసీమలో వానలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెలలో తుపాన్ ఉంటుందంటున్నారు. కాగా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు, ఈదురుగాలులకు వరి, మొక్కజొన్న, మిరప. పసుపు, అరటి, మామిడికి నష్టం జరిగింది. ధాన్యం, మొక్కజొన్న అయితే కోశాక తడిచి మొలకలొస్తున్నాయి. కోసి ఆరబెట్టిన పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ లేదని ఎన్యుమరేషన్‌లో నమోదు చేయట్లేదు. మామిడి కాయలు నేల రాలినా పరిహారం రాదంటున్నారు. ఎక్కడైనా చెట్లు పూర్తిగా పడిపోతే అరాకొర సాయం ఇస్తామంటున్నారు.

అడహాక్ ప్రమోషన్లు రద్దు

- ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రేడ్-2 హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్ల పోస్టులకు సంబంధించిన ప్రమోషన్లు కల్పించేందుకు వీలుగా గతేడాది ఆగస్టులో ఇచ్చిన ప్రమోషన్ గైడ్ లైన్స్‌ను రద్దు చేసినట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన కాపీలను రీజనల్ జాయింట్ డైరెక్టర్స్, అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులు, హైకోర్టు గవర్నమెంట్ ప్లీడర్ సర్వీసెస్-3, అన్ని జిల్లాల స్పెషల్ ఆఫీసర్లకు ఉత్తర్వులు పంపారు.

రుషికొండలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

'రాజధాని లేని రాష్ట్ర ముఖ్యమంత్రికి స్వాగతం'

- విశాఖలో ఫ్లెక్సీల కలకలం

ప్రజాశక్తి -మధురవాడ (విశాఖపట్నం)

'రాజధాని లేని రాష్ట్ర ముఖ్యమంత్రికి స్వాగతం' పేరిట విశాఖపట్నం రుషికొండలో జన జాగరణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చర్చనీయాంశమయ్యాయి. విశాఖ పర్యటనకు సిఎం బుధవారం వస్తున్న నేపథ్యంలో జన జాగరణ సమితి రాష్ట్ర కన్వీనర్ వాసు ఆధ్వర్యంలో వీటిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజధాని లేని సిఎంగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఆయనకు ప్రధాని మోడీ సన్మానం చేసి క్యాపిటల్ లెస్ సిఎంగా బిరుదు ఇవ్వాలని కోరారు. ఎన్నికలకు ఏడాది కాలమే ఉన్నందున ఉత్తరాంధ్ర ప్రజల చెవిలో పువ్వులు పెట్టేందుకు జగన్మోహన్ రెడ్డి చూస్తున్నారని, ఆయన మాటలను నమ్మేందుకు ఎవరూ సిద్ధంగా లేరని తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికే విశాఖకు సిఎం వస్తున్నారని ఆరోపించారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వాసును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫ్లెక్సీలను తొలగించారు.

ప్రతి ఇంటికీ కుళాయి

- యువగళంలో నారా లోకేష్ హామీ

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

తాము అధికారంలోకి వచ్చిన మొదటి మూడేళ్లలో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్ ఇస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం కర్నూలు జిల్లా గోనెగండ్ల, కోడుమూరు మండలాల్లో సాగింది. గాజులదిన్నె విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన యాత్ర వర్కూరు మీదుగా కోడుమూరు వరకు సాగింది. పాదయాత్రలో పలు సంఘాల ప్రతినిధులు లోకేష్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. కోడుమూరు బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ.. రజనీ కాంత్ సింగిల్‌గా వచ్చి రాజకీయాలు మాట్లాడకుండా వెళ్ళిపోయారని, వైసిపి వాళ్ళు గుంపులుగా వచ్చి హడావిడి చేస్తున్నారని తెలిపారు. ఇంటికి స్టిక్కర్ కాదు.. కరెంట్ బిల్లుకి, చెత్త పన్ను, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలని జగన్‌కు సవాల్ విసిరారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తామని, అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కోడుమూరు ఎమ్మెల్యే తనను అడ్డుకుంటాం అని అంటున్నారని, దళితులకు సంక్షేమ కార్యక్రమాలను సిఎం రద్దు చేస్తుంటే ఎమ్మెల్యే ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు.కోడుమూరు శివారు విడిది కేంద్రంలో ఏర్పాటు చేసిన బస వద్దకు యాత్ర చేరుకుంది. మొత్తంగా 16.9 కిలోమీటర్లు పాదయాత్ర సాగింది. కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి, టిడిపి కోడుమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఆకేపోగు ప్రభాకర్, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాఠశాలల్లో 25 శాతం ప్రవేశాలకు షెడ్యూల్ గడువు పెంపు

- పాఠశాల విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం ప్రకారం 2023-24 విద్యా సంవత్సరానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రైవేటు అన్‌ఎయిడెడ్ (ఐబి/ఐసిఎస్ఇ/సిబిఎస్ఇ/స్టేట్ సిలబస్) పాఠశాలల్లో 25 శాతం పేద పిల్లలకు ఉచిత ప్రవేశాలు 1వ తరగతి నుంచి కల్పించేందుకు రెండవ విడత దరఖాస్తులు చేసుకునేందుకు వీలుగా గడువు తేదీని పొడిగించినట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 6 నుంచి 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 15 నుంచి 20 వరకు జిఎస్‌డబ్ల్యుఎస్ డేటా ద్వారా విద్యార్థుల దరఖాస్తు అర్హతను బట్టి నిర్ణయిస్తామన్నారు. 20 నుంచి 22లోగా లాటరీ ఫలితాలు విడుదల చేయడం, పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు చేసే ప్రక్రియను 24 నుంచి 28వ తేదీ వరకు ఉంటుందన్నారు. రెండవ విడత దరఖాస్తుకు సంబంధిత ప్రక్రియపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ, ఎడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ సమగ్రశిక్షణ అధికారులను సురేష్‌కుమార్ ఆదేశించారు.

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 (క్రింద)

శ్రీ.టి.జి.ప్రశాంత్ యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు

ఇందుమూలంగా ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద ప్రచురించిన ప్రకటన ఇవ్వడమేమనగా మెసర్స్ మెసర్స్ భూసమ్ ఆయిల్ అండ్ ఫ్యాట్స్ లిమిటెడ్‌కు పొదగించిన వ్యక్తిగత హామీదారు కొరకు ఐబిసిలోని సెక్షన్95 క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే దాఖలుచేసిన ఆర్డర్ సిపి(ఐబి)నెం.257/95/హెచ్‌డిబి/ 2022 ఆధారంగా 27.04.2023న హైదరాబాద్ నివాసిఅయిన **శ్రీ టి.జి.ప్రశాంత్** వారికి వ్యతిరేకంగా ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా కోర్ట్ యొక్క సెక్షన్ 95 క్రింద ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ విషయంలో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, బెంచ్-1, హైదరాబాద్ ఆదేశించింది.

శ్రీ.టి.జి.ప్రశాంత్ యొక్క రుణదాతలు వారి క్లెయింలను రుజువులతో **23-05-2023**న లేదా ముందుగా **ఫ్లాట్ నెం.107**, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, **సోమాజిగూడ, హైదరాబాద్-500082** వద్ద రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారికి దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.

రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా కొరియర్ ద్వారా లేదా స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా లేదా నేరుగా డెలివరీ ద్వారా సమర్పించవచ్చు.

క్ర.సం.	వ్యక్తిగత హామీదారు టి.జి.ప్రశాంత్ యొక్క వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ టి.జి.ప్రశాంత్
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	208, కమలాపురికాలనీ, శ్రీనగర్‌కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500073. మరియు: 6-3-609/147/ఏ, ఆనంద్‌నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500004.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27-04-2023
4.	వ్యక్తిగత ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు అంచనా తేది	24-10-2023
5.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	23-05-2023
	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వివరాలు	
6.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	ముమ్మనేని వజ్ర లక్ష్మి IBBI/IPA-001/IP-P00919/2017-2018/11526
7.	బోర్డులో నమోదు చేసినట్లు రిజొల్యూషన్ ప్రొఫెషనల్ పేరు మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.7, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, సోమాజిగూడ, హైదరాబాద్-500082 Email id: emailtolak@gmail.com
8.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా & ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.7, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, సోమాజిగూడ, హైదరాబాద్-500082 Email id: emailtolak@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని ఇతర వర్తించు చట్టాల యొక్క నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుటకు జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.

తేది: 02-05-2023 — ముమ్మనేని వజ్ర లక్ష్మి
ప్రదేశం: హైదరాబాద్ — రిజొల్యూషన్ ప్రొఫెషనల్

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 (క్రింద)

శ్రీమతి టి.జి.ఎస్.నారాయణ రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు

ఇందుమూలంగా ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద ప్రచురించిన ప్రకటన ఇవ్వడమేమనగా మెసర్స్ మెసర్స్ భూసమ్ ఆయిల్ అండ్ ఫ్యాట్స్ లిమిటెడ్‌కు పొదగించిన వ్యక్తిగత హామీదారు కొరకు ఐబిసిలోని సెక్షన్95 క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే దాఖలుచేసిన ఆర్డర్ సిపి(ఐబి)నెం.255/95/హెచ్‌డిబి/ 2022 ఆధారంగా 27.04.2023న హైదరాబాద్ నివాసిఅయిన **శ్రీ టి.జి.ఎస్.నారాయణ** వారికి వ్యతిరేకంగా ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా కోర్ట్ యొక్క సెక్షన్ 95 క్రింద ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ విషయంలో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, బెంచ్-1, హైదరాబాద్ ఆదేశించింది.

శ్రీ టి.జి.ఎస్.నారాయణ యొక్క రుణదాతలను వారి క్లెయింలను రుజువులతో **23-05-2023**న లేదా ముందుగా **ఫ్లాట్ నెం.107**, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, **సోమాజిగూడ, హైదరాబాద్-500082** వద్ద రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారికి దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.

రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా కొరియర్ ద్వారా లేదా స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా లేదా నేరుగా డెలివరీ ద్వారా సమర్పించవచ్చు.

క్ర.సం.	వ్యక్తిగత హామీదారు శ్రీమతి టి.జి.సరోజ యొక్క వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీమతి టి.జి.సరోజ
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	208, కమలాపురి కాలనీ, శ్రీనగర్‌కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500073. మరియు: 6-3-609/147/ఏ, ఆనంద్‌నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500004.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27-04-2023
4.	వ్యక్తిగత ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు అంచనా తేది	24-10-2023
5.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	23-05-2023
	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వివరాలు	
6.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	ముమ్మనేని వజ్ర లక్ష్మి IBBI/IPA-001/IP-P00919/2017-2018/11526
7.	బోర్డులో నమోదు చేసినట్లు రిజొల్యూషన్ ప్రొఫెషనల్ పేరు మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.7, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, సోమాజిగూడ, హైదరాబాద్-500082 Email id: emailtolak@gmail.com
8.	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా & ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.7, వి.వి.వింటేజ్ రెసిడెన్సీ, సోమాజిగూడ, హైదరాబాద్-500082 Email id: emailtolak@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని ఇతర వర్తించు చట్టాల యొక్క నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుటకు జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.

తేది: 02-05-2023 — ముమ్మనేని వజ్ర లక్ష్మి
ప్రదేశం: హైదరాబాద్ — రిజొల్యూషన్ ప్రొఫెషనల్

'జగనన్నకు చెబుదాం' కోసం అప్రమత్తం

- గ్రామ, వార్డు సచివాలయాలశాఖ డైరెక్టరు లక్ష్మీశా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా త్వరలో ప్రారంభం కానున్న 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం కోసం క్షేత్రస్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేయాలని అధికారులను గ్రామ, వార్డు సచివాలయాలశాఖ డైరెక్టరు లక్ష్మీశా ఆదేశించారు. విజయవాడలోని గ్రామ, వార్డు సచివాలయాలశాఖ ప్రధాన కార్యాలయంలో మంగళవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోకి వచ్చే ఏ అంశాన్నైనా త్వరతగతిన పరిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లూ చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లోని వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఈ ఆర్డీలపై స్పందించేందుకు నవశకం పోర్టల్‌లో ప్రత్యేకంగా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్జీ వచ్చిన ఐదు రోజుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ సమస్య పరిష్కారం కావాలని లక్ష్మీశా సూచించారు. 1902 నెంబరును ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచడంతోపాటు పర్యవేక్షణ చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంలో ఎక్కడైనా అలసత్వం కనిపిస్తే ఉపేక్షించేది లేదన్నారు. సమీక్షా సమావేశంలో అడిషనల్ డైరెక్టరు భావన, టెక్నికల్ టీమ్ అధికారులు పాల్గొన్నారు.

పవన్, చంద్రబాబు కలిసినా కాపులు నమ్మరు

- మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అక్రమ కేసులు పెట్టి హింసించిన చంద్రబాబును కాపులు నమ్మే పరిస్థితి లేదని, పవన్‌కల్యాణ్ కలిసినా నమ్మరని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వ హయాంలో కాపులపై ఎన్నో కేసులు నమోదు చేయించారన్నారు. కాపు ఉద్యమంలో కాపునేతలపై 69 కేసులు పెట్టించారని తెలిపారు. ముద్రగడ పద్మనాభం, దాడిశెట్టి రాజా వంటి వారిని కేసులతో హింసించారని అన్నారు. ఆ అక్రమ కేసులను కొట్టేయడంతో చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారన్నారు. చంద్రబాబు ప్రోద్బలంతోనే వంగవీటి మోహనరంగా హత్య జరిగిందనేది అందరికీ తెలిసిన అంశమేనని అన్నారు.

సమస్యలపై ఆశాల నిరసనలు

ప్రజాశక్తి- అనకాపల్లి జిల్లా విలేకరులు

తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన అనకాపల్లి జిల్లాలోని పలు మండలాల్లో ఆశా కార్యకర్తలు మంగళవారం నిరసనలు తెలిపారు. పిహెచ్‌సిల అధికారులకు వినతిపత్రాలు అంద జేశారు. ఆయా చోట్ల సంఘం నాయకులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పని ఒత్తిడితో అనారోగ్యాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. కొన్ని సచివాలయాల్లో ఉదయం నుంచే పనిలో ఉండాలని, సబ్ సెంటర్‌లో సంతకం పెట్టిన తరువాతే బయటకు వెళ్లాలని నిబంధనల వల్ల తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామని వాపోయారు. ఇప్పటికే గ్రామాలలో గర్భిణులను, బాలింతలను ఆస్పత్రులకు తీసుకెళ్లడం, ఆరోగ్యం, పారిశుధ్యంపై అవగాహన కల్పించడం వంటి పనులు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. తమకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డులు అందివ్వాలని కోరారు. సచివాలయాల్లో ఆశా కార్యకర్తలు ఉండాలని, సబ్ సెంటర్‌కు వచ్చి రోజూ సంతకాలు పెట్టాలనే నిబంధనలను తొలగించాని డిమాండ్ చేశారు. అవసరమైన రికార్డులను ప్రభుత్వమే సరఫరా చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. కశింకోట, పరవాడ, రావికమతం, మునగపాక మండలాల్లో ఆశాలు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రఘుదేవపురం బ్రాంచ్, 8-196, మెయిన్ రోడ్డు, రఘుదేవపురం. ఫోన్: 8356809371
ఇ-మెయిల్: ubin0809373@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

వీరి నుండి
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
రఘుదేవపురం బ్రాంచ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
దిగువ వారికి

ఋణగ్రహీతలు : 1) శ్రీ పైబోడి పల్లం రాజు, తండ్రి. కృష్ణ మూర్తి, **2)** శ్రీమతి పైబోడి లక్ష్మీ గాయత్రి, భర్త.వల్లం రాజు, శ్రీ పైబోడి దుర్గా ప్రసాద్, తండ్రి. కృష్ణ మూర్తి, నివాసం 6-142, రాజుపాలెం, చినకొండేపూడి, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆం.ప్ర.

విషయము : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రఘుదేవపురం బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మీకు చెందిన ఆస్తిని విక్రయించుట

పై బ్యాంకు వారి ద్వారా 13(2) విభాగం క్రింద **డిమాండ్ నోటీసు తేది.06.12.2022** న పంపినప్పటికీ మీరు బ్యాంకుకి చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనారు.

పై చట్ట పరిధిలో సంక్రమించిన అధికారాలతో, ఈ క్రింది ఆస్తిని **16.03.2023** న స్వాధీన పరచుకోవడమైనది.

ఆస్తులను స్వాధీనం చేసుకొన్నప్పటికీ, **రఘుదేవపురం బ్రాంచ్** వారికి మీరు బకాయి పడిన మొత్తం బకాయి సొమ్ము చెల్లించలేదు. అందువలన ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి 30 దినముల తర్వాత ఈ క్రింది ఆస్తులను బహిరంగ ఇ-వేలం ద్వారా ఈ క్రింది తెలిపిన రిజర్వు ధర **రూ.48,93,000/- (అక్షరాల నలభై ఎనిమిది లక్షల తొంభై మూడు వేల రూపాయలు మాత్రమే)** కు విక్రయించుటకు ఆవశ్యకమైనది.

వేలం తేది, సమయం మరియు సర్వీ